# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 226. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ మంగళవారం.27.05.2025 పేజీలు:4, వెల:రూ.1.00


## తెలంగాణకూ రుతుపవనాలు వచ్చేశాయి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ:అన్నదాతలకు తీపికబురు.నైరుతి రుతుపవనాలు తెలంగాణను తాకాయి.ఏపీ, కర్నాటక, మహారాష్ట్ర, ఈశాన్య రాష్ట్రాల్లోని పలుప్రాంతాలకు విస్తరించాయి. మరోవైపు మంగళవారం బంగాళాఖాతం లో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. ఉత్తర తెలంగాణ మీదుగా ఉపరితల ద్రోణి ఛత్తీస్‌గఢ్ వరకు విస్తరించి ఉంది. వీటి ప్రభావం వల్ల రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు పలు జిల్లాల్లో కురిసే అవకాశముంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికను జారీ చేసింది.ఆ జాబితాలో ఆదిలాబాద్, కొమ్రంభీం అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్,నిజామాబాద్, జగిత్యాల,రాజన్నసిరిసిల్ల,వికారాబాద్,సంగారెడ్డి జిల్లాలున్నాయి. మిగతా జిల్లాల్లో కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే సూచనలున్నాయి. ఈ నేపథ్యంలో ఆ జిల్లాలకు ఎల్లో హెచ్చరికను జారీ చేసింది. వచ్చే 48 గంటల పాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆకాశం మేఘావృతమై ఉంటుంది. తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే సూచనలున్నాయి.

## రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ వాయిదా

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: రాష్ట్ర మంత్రివర్గం విస్తరణకు ముహూర్తం మరోసారి వాయిదా పడింది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అందుబాటులో లేకపోవడంతో ఈ సమావేశాన్ని ఈనెల 30కి వాయిదా వేశారు. ప్రస్తుతం ప్రకృతి వైద్యం తీసుకుంటున్న ఖర్గే షెడ్యూల్ ప్రకారం సోమవారమే ఢిల్లీకి చేరుకోవాల్సి ఉండగా వైద్యుల సూచనల మేరకు ఆయన చికిత్స మరో రెండ్రోజులు కొనసాగనున్నట్టు ఏఐసీసీ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో ఈనెల 30న ఖర్గే ఢిల్లీకి చేరుకోనున్నారు. దీంతో రెండ్రోజుల ఎదురుచూపుల తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌కు వెనుదిరిగారు. సోమవారం సాయంత్రం అక్బర్ రోడ్‌లోని10 జన్‌పథ్‌లో రాహుల్ గాంధీతో పార్టీ వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వేర్వేరుగా భేటీ అయ్యారు. తొలుత కేసీ వేణుగోపాల్ కేరళలోని నీలంబూర్ అసెంబ్లీ ఉప ఎన్నికకు సంబంధించి పార్టీ అభ్యర్థి ప్రకటనపై చర్చించారు.

# ట్రాన్స్‌జెండర్లను సమాజంలో భాగస్వామ్యం చేస్తున్నాం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ట్రాన్స్‌జెండర్లను సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం చేస్తున్నామనీ, వారికి అంగవైకల్య కోటా కింద ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని రాష్ట్ర స్త్రీ, శిశుసంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) చెప్పారు. ట్రాన్స్‌జెండర్ల సాధికారత, భాగస్వామ్యం వైపు ఒక కీలక అడుగు వేస్తూ 2024 డిసెంబర్‌లో హైదరాబాద్‌లో 44 మంది ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విషయాన్ని గుర్తుచేశారు. వారికి గౌరవప్రద ఉపాధిని కల్పించడానికి ఇది ఒక ముఖ్యమైన చర్య అని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ట్రాన్స్‌జెండర్ వర్గాన్ని చేర్చుకోవాలని నిర్ణయం తీసుకున్న తొలి రాష్ట్రం తెలంగాణనే అని గర్వంగా చెప్పారు. ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్‌జెండర్ల నియామకం పైలట్ ప్రాజెక్ట్‌పై సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి సీతక్క అధ్యక్షతన సమీక్ష జరిగింది. అందులో డీజీ, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ.ఆనంద్, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి అనితా రామచంద్రన్, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ కమిషనర్ శైలజ, ఎన్జీఓ సంస్థల ప్రతినిధులు, ట్రాఫిక్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్‌జెండర్ల విధులు అందరినీ సంతృప్తి పరిచాయని అభినందించారు. ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం కూడా ఈ దిశగా చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. ట్రాన్స్‌జెండర్లకు వైద్యం కోసం ఇప్పటికే మైత్రీ క్లినిక్‌లు ఏర్పాటు చేశామని, ఇతర ప్రభుత్వ విభాగాల్లో కూడా వారికి మరిన్ని అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనితా రామచంద్రన్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఈ మహత్తర చర్యకు దేశవ్యాప్తంగా సానుకూల స్పందన వస్తోందన్నారు. ప్రభుత్వానికి నివేదిక అందించిన తర్వాత ఇతర ప్రభుత్వ శాఖల్లో కూడా ట్రాన్స్‌జెండర్లను నియమించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని చెప్పారు. సీవీ.ఆనంద్ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారం డిసెంబర్ నెలలో కేవలం 10 రోజులలో ట్రాన్స్‌జెండర్ల నియామక ప్రక్రియ పూర్తి చేసి ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించామని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ సిటీ పోలీసు ట్రాఫిక్ విభాగంలో 38 మంది ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఆరు నెలల్లో వారిపై ఒక్క చిన్న ఫిర్యాదు కూడా రాలేదని గర్వంగా తెలిపారు. మంచి పేరు వచ్చే విధంగా బాధ్యతతో పని చేస్తే ప్రభుత్వం మరింత ప్రోత్సహిస్తుందని సూచించారు. శైలజ మాట్లాడుతూ వారి సంక్షేమం కోసం మరిన్ని చర్యలు చేపడతామని హామీనిచ్చారు. ట్రాఫిక్ అసిస్టెంట్లు మాట్లాడుతూ.. ఒకప్పుడు పోలీసులంటేనే భయపడే వారమనీ, ఇప్పుడు వారితో కలిసి పనిచేస్తున్నందుకు ఎంతో గౌరవంగా ఉందని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో తమకు చాలా ధైర్యం వచ్చిందనీ, సమాజంలో గౌరవం పెరిగిందని చెప్పారు. హౌంగార్డులకు ఉన్న సౌకర్యాలు తమకు కల్పించాలని కోరారు.

# ఛాలెంజ్‌గా తీసుకుని నిర్వహించాం



భూపాలపల్లి :అమృత్ తెలంగాణ: సరస్వతీ పుష్కరాలను ఛాలెంజ్‌గా తీసుకుని నిర్వహించామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. సోమవారం సాయంత్రం జయశంకర్-భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో సరస్వతీ ఘాట్ వద్ద రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఈనెల 15 నుంచి 26 వరకు 12 రోజుల పాటు జరిగిన పుష్కరాలకు ఈ ప్రాంత ప్రజలు ఆశీస్సులు అందించారని అభినందించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. రూ.40కోట్లతో పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ఎన్నికల నిబంధనల వల్ల పనులు చేపట్టేందుకు కొద్దిగా ఇబ్బంది కలిగినా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం తక్కువ సమయంలో ముఖ్యమంత్రి ఆలోచన మేరకు చేసిన పుష్కరాలు దిగ్విజయం అయ్యాయని తెలిపారు. గోదావరి, ప్రాణహిత, అంతరవాహిని సరస్వతి సంగమంలో మొట్ట మొదటిసారిగా పుష్కరాలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సరస్వతీ మాతా 17 అడుగులు విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. దాదాపు 30 లక్షల మంది భక్తులు పుణ్య స్నానాలు చేశారని అన్నారు. ఈ ప్రాంతానికి అన్ని లక్షల మంది ఎన్నడూ రాలేదని తెలిపారు. రాబోయే గోదావరి పుష్కరాలను మరింత వైభవంగా జరుపుతామని అన్నారు. కాశీ పండితులు. ప్రతి రోజూ సరస్వతి నవరత్న మాలా కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. మీడియా ద్వారా లక్షలాది. మంది భక్తులు వచ్చేలా ప్రచారం చేశారని, టీవీ ఛానళ్ల ద్వారా వీక్షించే అవకాశం కల్పించారని అభినందించారు. పుణ్య స్నానాలు సంవత్సరం పాటు చేసేందుకు అవకాశం ఉందని, రాలేని భక్తులు సంవత్సర కాలంలో ఎపుడైనా పుష్కర స్నానాలు చేయొచ్చని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ.. చాలా తక్కువ సమయంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ప్రత్యేక చొరవతో ముందస్తు చర్యలు తీసుకోవడంతో సరస్వతీ పుష్కరాలు విజయవంతానికి కృషి చేశారని అభినందించారు. రానున్న గోదావరి పుష్కరాలకు శాశ్వత సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ.. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణం చిన్న గ్రామమని అన్నారు. ఈ గ్రామంలో ఇంత గొప్ప మహా సరస్వతీ పుష్కరాలు నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. 5 నెలల ముందు నుంచి ప్రణాళికలు సిద్ధం చేశామని, ప్రభుత్వం రూ.40కోట్లు మంజూరు చేయడంతో అన్ని సౌకర్యాలు కల్పించామని అన్నారు. అనంతరం సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం వీక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ నాగఫణి శర్మ, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మదన్ మోహన్, మక్కన్ సింగ్, ట్రేడ్ ప్రమోషన్ చైర్మెన్ ఐతా ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్ రావు, ఎస్పీ కిరణ్ ఖరే తదితరులు పాల్గొన్నారు.

# శతాబ్దపు అతిపెద్ద మోసం కాంగ్రెస్ పార్టీ అభయహస్తం మ్యానిఫెస్టో



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: నాడు తమ నినాదం నీళ్లు, నిధులు, నియామకాలైతే, నేడు రేవంత్ విధానం నిందలు, దందా లు, చందాలు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తెలంగాణకు గులా బీజెండానే గుండె ధైర్యం అని ప్రకటించారు. గద్వాలకు ఉపఎన్నిక రావడం ఖాయమనీ, అక్కడ కూడా గులాబీ జెండా ఎగరడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో గద్వాల నుంచి భారీ ఎత్తున బీఆర్ఎస్‌లో కాంగ్రెస్, బీజేపీ నేతలు, కార్యకర్తలు చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంద రూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం కాంగ్రెస్ పార్టీ అభయహస్తం మ్యానిఫెస్టో అని విమర్శించా రు. రేవంత్ రెడ్డి గత పద్దెనిమిది నెలలుగా ప్రధాన ప్రతిపక్షంపై పనికిరాని నిందలు, బిల్డర్లు - కాంట్రాక్టర్లతో దందాలు, రాహుల్ గాంధీకి చందాలు పంపడమే విధానంగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి ఉత్త మాటల మనిషి మాత్రమే కాదన్న కేటీఆర్, ఆయన ఢిల్లీకి మూటలు మోసే మనిషిగా మారిపోయారని ఎద్దేవా చేశారు. ఒకప్పుడు చంద్రబాబు కోసం మూటలు మోసి అడ్డంగా దొరికిపోయారనీ, ఇప్పుడు రాహుల్ గాంధీ కోసం ఢిల్లీకి మూటలు మోస్తున్నారని మండిపడ్డారు. ఎప్పుడు ఎవరిని బెదిరించాలి, ఎవరిని దోచుకోవాలి, ఢిల్లీకి దోచుకున్న సొమ్ము ఎలా పంపాలనే ఆలోచన తప్ప, తెలంగాణపై పట్టింపు లేదని దుయ్యబట్టారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ఒట్టు వేశారనీ, రూ.49 వేలా 500 కోట్ల రుణమాఫీ చేయాల్సి ఉంటే చివరకు పావుశాతం కూడా కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భయంకరమైన మానసిక వ్యాధితో రేవంత్ రెడ్డి బాధపడుతున్నట్టు కనిపిస్తోందని కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మోసాన్ని, బీజెపి నయవంచనను ఊరూరా తీసుకపోవాల్సిన బాధ్యత గులాబీ సైనికులం దరి మీద ఉందన్నారు. వలస ప్రాంతంగా ముద్రపడ్డ పాలమూరు ముఖచిత్రాన్ని కేసీఆర్ సమూలంగా మార్చివేశారని కేటీఆర్ తెలిపారు. ఆంధ్ర, కర్ణాటక నుంచి పదేండ్ల పాలనలో రివర్స్ మైగ్రేషన్ సాగిందని గుర్తుచేశారు. గులాబీ జెండా కింద గెలిచిన ఎమ్మెల్యే మోసం చేసి వెళ్లినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్‌తోనే ఉన్నారని స్పష్టం చేశారు. త్వరలో గద్వాలకు కూడా ఉపఎన్నిక రావడం ఖాయమనీ, వచ్చే ఉప ఎన్నికల్లో సామాన్య కార్యకర్తను పెట్టినా అక్కడ గులాబీ జెండాను ఎగరవేస్తామని కుండబద్దలు కొట్టారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్ళిన సన్నాసులకు వచ్చే ఉపఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చివాత పెట్టడం ఖాయమని హెచ్చరించారు. కేసీఆర్ హయాంలో గద్వాలను జిల్లా చేసి పరిపాలనను ప్రతి గడపకు చేరువ చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. రాజోలి బండ డైవర్షన్ స్కీం కోసం ఆలంపూర్ జోగులాంబ నుంచి ఆర్డీఎస్ వరకు పార్టీ పెట్టిన కొత్తలో కేసీఆర్ పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. జూన్ నెలలో పార్టీ మెంబర్‌షిప్ డ్రైవ్ మొదలవుతుందని కేటీఆర్ వెల్లడించారు.

# ముగిసిన సరస్వతీ నది పుష్కరాలు



కాళేశ్వరం :అమృత్ తెలంగాణ: జయశంకర్-భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం దేవస్థానానికి ఆనుకొని ఉన్న త్రివేణి సంగమంలోని సరస్వతీ నదిలో 12 రోజుల పాటు పుష్కరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణతోపాటు పలు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది సందర్శకులు కాళేశ్వరానికి చేరుకొని సరస్వతి నదికి, సంగమం పుష్కర ఘాట్‌కు వెళ్లి పుణ్యస్నానాలు ఆచరించారు. కాగా, చివరి రోజు సోమవారం సాయంత్రం 7.30గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితులు, అధికారులు ఆలయ సంప్రదాయాలతో దేవస్థానం నుంచి శోభాయాత్రగా సరస్వతి నది సంగమం వరకు వెళ్లి కలశాలతో ముక్తీశ్వరు డిని అభిషేకించారు. అక్కడే నదీమ తల్లికి హారతి పట్టి చీర, సారెతో సాగనంపి తిరుగు ముఖం పట్టారు. చివరి రోజు కావడంతో రాష్ట్ర నలు మూలల నుంచి సుమారు 3.50 లక్షల మంది సందర్శకులు కాళేశ్వరానికి వచ్చి స్నానాలు ఆచరించారు. అనంతరం ముక్తీశ్వర స్వామిని దర్శించు కున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే పర్యవేక్షణలో ఆయా శాఖల అధికారులు పకడ్బందీ వసతులు కల్పించారు. గత 11రోజులుగా గోదావరి, ప్రాణహిత, అంతర్వాహిని సరస్వతీ త్రివేణి సంగమంలో పుష్కర స్నానం, స్వామి వారి దర్శనం కోసం వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం తాగునీటి సరఫరా, త్రివేణి సంగమం వరకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించింది. వివిధ ప్రాంతాల నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. వైద్య ఆరోగ్యశాఖ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఓఆర్ఎస్, అస్వస్థతకు గురైన భక్తులకు వైద్య సేవలు అందించింది. పంచాయతీరాజ్ విభాగం మూడు షిఫ్టుల వారీగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించింది. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా మంచినీరు, మరుగుదొడ్ల నిర్వ హణ చేపట్టారు. విద్యుత్ శాఖ ద్వారా నిరంతరం విద్యుత్ సరఫరా చేశారు. చిన్నారులు ఆట బొమ్మల కొనుగోళ్లు, శీతల పానీయాలు, నిమ్మ రసం, లస్సీ, విజయ డెయిరీ ఉత్పత్తులు, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ ఏర్పాటు చేసిన తాగునీరు సేవించి ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందారు.

# తుది దశకు యువ 'వికాసం'




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పరిశీలన తుది దశకు చేరుకుంది. హైదరాబాద్ జిల్లాలో రెండ్రోజుల్లో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయనున్నారు. ఇందుకు సంబంధించిన పనులు చకచకా సాగుతున్నాయి. ఈ పథకానికి సిబిల్ స్కోర్ తప్పనిసరి అని ప్రచారం జరిగిన నేపథ్యంలో వాటిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కొట్టిపారేయడంతో దరఖాస్తు చేసుకున్న వారిలో ఎవరికి వర్తిస్తుందోనని ఎదురు చూస్తున్నారు.

రెండ్రోజుల్లో లబ్దిదారుల జాబితా

నిరుద్యోగ యువత స్వయం ఉపాధికి రాయితీ రుణాలు అందించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించి దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకానికి 16,23,764 మంది దరఖాస్తు చేసుకున్నారు. రూ.4లక్షల కేటగిరీలో రుణాల కోసం 12 లక్షలకుపైగా దరఖాస్తులొచ్చాయి. హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈ పథకానికి 1,28,763 దరఖాస్తులు వచ్చాయి. జిల్లాలో మైనార్టీ, బీసీ, ఎస్సీ యువత అత్యధికంగా దరఖాస్తు చేసుకోగా.. ఎస్టీ యువత అత్యల్పంగా దరఖాస్తు చేసుకున్నారు. కనిష్టంగా రూ.50వేల యూనిట్లకు, గరిష్టంగా రూ.4 లక్షల యూనిట్లకు దరఖాస్తులు అందాయని అధికారులు చెబుతున్నారు. లబ్దిదారులను తేల్చేందుకు మండలాల వారీగా దరఖాస్తులను పరిశీలించారు. ప్రస్తుతం మండల కమిటీల ఆధ్వర్యంలో లబ్దిదారుల జాబితా రూపొందించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఒక కుటుంబంలో ఒక్కరికే స్వయం ఉపాధి పథకం మంజూరు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కేటగిరీల వారీగా వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలిస్తున్నారు. గడిచిన ఐదేండ్లలో ప్రభుత్వ పరంగా ఏ కార్పొరేషన్ నుంచి లబ్ధి పొందారా లేదా అని గుర్తించనున్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని చెల్లించకుండా డిఫాల్టర్లుగా మారినవారు ఎవరైనా జాబితాలో ఉన్నారా లేదా అని తేల్చే బాధ్యతలను బ్యాంకర్లకు అప్పగించారు. బ్యాంకర్ల నుంచి స్పష్టత వస్తే మండలాల వారీగా జాబితాలను రూపొందించి జిల్లా కమిటీకి ప్రతిపాదిస్తారు. కలెక్టర్ చైర్మెన్‌గా ఉన్న జిల్లా కమిటీ.. లబ్దిదారుల తుది జాబితాను రూపొందించనుంది. ఈనెల ఆఖరుకు ఈ ప్రక్రియ పూర్తిచేయనున్నారు. అనంతరం తుది జాబితాను జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆమోదానికి పంపిస్తారు. మంత్రి ఆమోదం అనంతరం జూన్ 2న లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నారు.

41వేల యూనిట్లు.. 580 కోట్ల సబ్సిడీ

జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి భారీగా దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఈ ఏడాదికి యూనిట్లు మాత్రం సగం లోపే ఉన్నాయి. జిల్లాలో ఈ ఏడాదికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, క్రిస్టియన్ మైనార్టీలకు కలిపి 41,726 యూనిట్లుండగా.. ఇందులో జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్‌కు 21,090 మంది దరఖాస్తులు చేయగా.. 6638 యూనిట్లు కేటాయించారు. ఎస్టీ కార్పొరేషన్‌కు 2602 అప్లికేషన్‌కు..1412 యూనిట్లు, బీసీ, ఈబీసీ కలిపి 38,954 దరఖాస్తులకు..15,442 యూనిట్లు, మైనార్టీ కార్పొరేషన్‌కు 64,982 దరఖాస్తులకు 17,253 యూనిట్లు, క్రిస్టియన్ కార్పొరేషన్‌కు 1,135 అప్లికేషన్స్ రాగా.. 981 యూనిట్లను కేటాయించారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ. 580 కోట్లు సబ్సిడి విడుదల చేయనుంది. రూ. 50 వేల నుంచి 4 లక్షల వరకు ప్రభుత్వం అందించే సహాయం కోసం దాదాపు 1.28 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. లబ్దిదారుల ఎంపికలో ఒంటరి మహిళలు, వితంతువుల కోసం 25 శాతం, వికలాంగుల కోసం 5 శాతం కేటాయించే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలు చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఎస్సీ వర్గీకరణలో భాగంగా ఎస్సీ కేటగిరీలోని ఉప కులాలకు కూడా లబ్దిదారుల ఎంపికలో ప్రాధాన్యమిచ్చే అవకాశం ఉంది.

# ప్రభుత్వ బడులపై నమ్మకం పెరిగేలా చూడాలి



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో మండల విద్యాధికారులు (ఎంఈవో)దే కీలక పాత్ర ఉంటుందని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి చెప్పారు. నాయకత్వం, పర్యవేక్షణ, విద్యాశాఖ కార్యక్రమాలపై మూడురోజుల శిక్షణా కార్యక్రమం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో సోమవారం ప్రారంభమైంది. 629 మంది ఎంఈవోలకు గాను రెండు విడతల్లో ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మొదటి విడతలో 304 మంది ఎంఈవోలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ మండల స్థాయిలో ఉపాధ్యాయుల శిక్షణను నిర్వహిం చినందుకు ఎంఈవోలను అభినందించారు. ఎంఈవోలందరూ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపర్చడం కోసం కృషి చేయాలని ఆదేశించారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం ప్రతి మండలానికీ ఎంఈవో ఉన్నారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో నమ్మకం పెరిగేలా వారి పనితీరు ఉండాలన్నారు. బడిబాట కార్యక్రమంలో ఎంఈవో ప్రత్యేక కార్యాచరణతో వారి మండలంలో ఉన్న పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ, స్థానిక సంస్థలు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీ, గురుకులాలు, యూఆర్ఎస్ పాఠశాలల్లో పనిచేస్తున్న 1,22,854 మంది ఉపాధ్యాయులకు ఐదు రోజల శిక్షణ కార్యక్రమాన్ని ఈనెల 13 నుంచి ప్రారంభించామని గుర్తు చేశారు. వారికి శిక్షణ ఇచ్చేందుకు 5,605 మంది రిసోర్స్ పర్సన్లకు ఐదు రోజులు శిక్షణ ఇచ్చామని అన్నారు. ఇప్పటి వరకు రెండు విడతల్లో 866 కేంద్రాల్లో 94,794 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చామని వివరించారు. మిగిలిన వారికి మూడో విడతలో సోమవారం నుంచి ఈనెల 30 వరకు నిర్వహిస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా విద్యా ర్థుల విద్యా ప్రమాణాలను పెంచడానికి అందరం కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

# బీఆర్ఎస్ పై బాణావత్ గోవింద నాయక్ ఫైర్



అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ : ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ భరాస పార్టీ పై ఆదివాసి కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు కౌంటర్ ఇచ్చారు చుట్టూ ఉన్న దయ్యాలు మీరే కదా అంటూ ఆదివాసి కాంగ్రెస్ జిల్లా చైర్మన్ గోవిందా నాయక్ చురకలు అంటించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దయ్యాలు ఉన్నాయని నువ్వు చెప్పిన మాట వాస్తవం అయితే సిబిఐ విచరణ జరిపించు అప్పుడే నువ్వు చేసిన అపోహలు నిజమని తేలుతుందన్నారు చెల్లి లొల్లిని కవర్ చేస్తూ ఏదో ఒకటి చెప్పే ప్రయత్నం చేశారన్నారు చేసారన్నారు కేటీఆర్ కు నిద్ర పట్టక పొద్దున్నే వచ్చి రేవంత్ రెడ్డి పై కేటీఆర్ వి అన్ని తప్పుడు ఆరోపణలు లేనని వెల్లడించారు కేటీఆర్ రాజ్యం ఏలుదామని పగటి కలలు.కంటున్నారన్నారు కెసిఆర్ దగ్గర ఉన్న దయ్యాలు అవి చేసిన కుంభకోణాలపై కవిత సిబిఐ విచారణ కోరాలన్నారు ఇంటి పంచాయతీని రాజకీయ లొల్లిగా మార్చేందుకు కవిత ప్రయత్నిస్తున్నారన్నారు తెలంగాణ ప్రజలు కల్వకుంట్ల కుటుంబాన్ని నమ్మే పరిస్థితిలో లేదన్నా

## నిర్మల్ జిల్లా కు మంత్రి శితక్క రాక : ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్



అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు శిశు సంక్షేమ శాఖ మాత్యులు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క లోకేశ్వరం మండలంలోని కొమరం భీమ్ గారి విగ్రహావిష్కరణకు 27-05 ఉదయం 11 గంటలకు విచ్చేస్తున్నారు మరియు ముధోల్ మండలంలోని బ్రాహ్మన్ గావ్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం మరియు ముధోల్ నియోజకవర్గం లోని ఇతర అభివృద్ధి పనుల శంకుస్థాపన కొరకు మధ్యాహ్నం 12.30 నిమిషాలకు పాల్గొంటారు. కావున ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ దయచేసి ఈ కార్యక్రమం లలో పాల్గొని విజయవంతం చేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నాను.

## రాజీవ్ యువ వికాసం పథకంలో ఉద్యమకారులకు, జర్నలిస్టు లకు ప్రాధాన్యత ఇవ్వాలి.

ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధానకార్యదర్శి చాకేటి లస్మన్న.....



నిర్మల్ జిల్ల బైంసా మే 26 అమృత్ తెలంగాణ బైంసా పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన జర్నలిస్టులకు , తెలంగాణా ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలి అని తెలంగాణా ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధానకార్యదర్శి చాకేటి లస్మన్న అన్నారు. తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన మలి దశ తెలంగాణా ఉద్యమంలో చాలా కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు, తెలంగాణా ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం వరకు తెలంగాణా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.

# వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కలిసిన శాసనసభ్యులు పాయల్ శంకర్



మంత్రికి వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ రైతులకు సంబంధించిన జొన్నలు డబ్బులు త్వరితగతిన రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని, అలాగే వాన కాలం పంటల పెట్టుబడి సాయం కింద రైతు భరోసా నిధులు సైతం వెంటనే విడుదల చేయాలని హైదరాబాద్ లో ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకలిసి వినతి పత్రం అందజేసిన అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

## నేడు ఇన్చార్జి మంత్రి సీతక్క పర్యటన..

పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం..... పెద్ద ఎత్తున తరలిరావాలని కార్యకర్తలను ఆదేశించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి....



ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా మే 26 అమృత్ తెలంగాన లోకేశ్వరం ముధోల్ మండలాల్లో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, లోకేశ్వరం మండలంలోని కొమరం భీమ్ విగ్రహావిష్కరణకు మంగళవారం ఉదయం 11 గంటలకు విచ్చేస్తున్నారు మరియు ముధోల్ మండలంలోని బ్రాహ్మన్ గావ్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం మరియు ముధోల్ నియోజకవర్గం లోని ఇతర అభివృద్ధి పనుల శంకుస్థాపన కొరకు మధ్యాహ్నం 12.30 నిమిషాలకు పాల్గొంటారని మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి తెలిపారు కావున ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు

## తొలగించిన ఆంధ్ర బీసీ కులాలను తెలంగాణ బీసీల్లో కలిపితే ఉధృతంగా ఉద్యమం చేపడతాం....

తెలంగాణ బీసీ హక్కుల నేత సుంకట పోశెట్టి ప్రభుత్వానికి హెచ్చరిక



సుంకె టపోశెట్టి. తెలంగాణ బీసీ ఏ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్

నిర్మల్ జిల్లా బైంసా మే 26 అమృత్ తెలంగాన గత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు బీసీ కులాల నుండి తొలగించిన 27. కులాలను మళ్లీ కలిపే ప్రయత్నం చేస్తునతెలంగాణ ప్రభుత్వం విరమించుకోవాలని, లేని పక్షం లొ బీసీ లంత కలిసి ఉద్యమిస్తామని, తెలంగాణ బీసీ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెటపో శెట్టి పత్రిక ప్రకటన ద్వారా ప్రభుత్వానికి తెలుపుతూ. ఇప్పటికే బీసీ లలో ఉన్న జనాభా సంఖ్య ఎక్కువగా ఉన్న రిజర్వేషన్ లు మాత్రం జనాభా దామాషా కంటె తక్కువగా ఉండడం తొ ఒక వైపు బీసీలు సతమత మౌతుంటే, మరో వైపు బీసీ లలో ఇతర కులాలను తెచ్చి బీసీలలో కలపడం ఎంత వరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రస్తుతం ఉన్న బీసీ కులాలకు మీరు అమలు చేస్తామన స్తానిక, ఎన్నికల్లో 42. శాతం రిజర్వేషన్ల ను ఏ. బి. సి. డి. వర్గీకరణ ప్రకారం అమలు చేసి బీసీ లోని అన్ని కులాల వారికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు

# రిలే నిరాహారదీక్షలు ప్రారంభం..

వెంటనే బుద్ధుడి విగ్రహాన్ని ముందు ఉన్నచోటే ప్రతిష్టించ
విగ్రహాన్ని ప్రతిష్టించకుంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తాం...
ఒకరికి ఒక న్యాయం ఇంకొకరికి ఇంకొక న్యాయమా బోర్గాం దళిత ప్రజల ఆవేదన..
రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న అన్ని సంఘాల నాయకులు..







రిలే నిరాహార దీక్షలు ప్రారంభించిన దళిత సంఘ నాయకులు

నిర్మల్ జిల్లా ముధోల్ మార్చ్ 26 అమృత్ తెలంగాణ ముధోల్ మండలం లోని రాళ్ళ బోరేగావ్, గ్రామంలో బుద్ధ పూర్ణిమ నాడు బుద్ధుడి విగ్రహాన్ని తొలగించడంతో గత కొన్ని రోజుల నుండి బుద్ధుడి విగ్రహాన్ని ఎక్కడి నుంచి అయితే తొలగించడం జరిగిందో అక్కడే ప్రతిష్టించాలని జిల్లలో ప్రతిరోజు ఆందోళన కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయి కానీ సంబంధిత ఎమ్మెల్యే అధికారులు ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ఆందోళన కార్యక్రమాలను తీవ్రతరం చేస్తూ సోమవారం నుండి బైంసా అంబేద్కర్ విగ్రహం ముందు రిలే నిరాహార దీక్ష కు వ్యవసాయ కార్మిక సంఘం, బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, సమతా సైనిక దల్, అంబేద్కర్ యువజన సంఘాలు, ఉద్యోగ సంఘాలు, భీమ్ ఆర్మీ,



మాట్లాడుతున్న అన్ని సంఘాల నాయకులు

న్యాయవాదులు మరియు బుద్ధిష్టులు నిర్వహించడం జరుగుతుంది అందరు వచ్చి మన గళాన్ని వినిపించి అధికారులు దిగివచ్చి బుద్ధుడి విగ్రహాన్ని ప్రతిష్టించే వరకు మన ఉద్యమాన్ని కొనసాగిద్దామని ప్రతి ఒక్కరు కదిలి రావాలని పిలుపునిచ్చారు

# ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత

## నేరాల నియంత్రణకే 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఐపిఎస్ ఆదేశాలతో అవినాష్ కుమార్ ఐపిఎస్ పర్యవేక్షణలో ఈ రోజు భైంసా రూరల్ మండల మీర్జాపూర్ గ్రామంలో తెల్లవారుజామున భైంసా రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నైలు ఆధ్వర్యంలో సర్కిల్ అధికారులు సిబ్బంది తో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి గ్రామం లో తనిఖీ లు నిర్వహించి తగిన ధ్రువ పత్రాలు లేని 62 ద్విచక్ర వాహనాలను మరియు 3 త్రిచక్ర వాహనాలను సీజ్ చేయటం జరిగింది.

ఈ సందర్భంగా అవినాష్ కుమార్ ఐపిఎస్ మాట్లాడుతూ....

జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , కాలనీ లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.

నిర్మల్ పోలీసు.. మీ పోలీస్... లో భాగంగా మీ గ్రామం లో ఎవరైనా నిషేధిత గంజాయిని విక్రయించిన లేదా రవాణా చేసిన మాకు 8712659599 కి సమాచారము ఇవ్వాలని , అట్టివారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని సూచించారు.

గ్రామంలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. . ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఇట్టి ప్రోగ్రాం లో అవినాష్ కుమార్ ఐపిఎస్, భైంసా రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నైలు, ఎస్ఐ లు రవీందర్, అశోక్, ప్రొబేషనరీ ఎస్ఐ సుప్రియ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# హిందీ సాహితీ సేవ కోసం భవనాన్ని కేటాయించండి.

.... జిల్లా కలెక్టర్ రాజర్షి షా కి హిందీ సేవా సమితి సభ్యుల వినతి....




కలెక్టర్ ని సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లాలో 50% పైబడింది హిందీ భాషా ప్రేమికులు సాహితివేత్తలు ఉన్నారు. కావున సాహితి కార్యక్రమాల నిర్వహణ మరియు హిందీ సాహిత్య లైబ్రరీ కొరకు హిందీ భవన్ కోసం ఒక భవనాన్ని కేటాయించాలని హిందీ భాష సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పేట్కులే నేతృత్వంలోని హిందీ ప్రేమికుల బృందం ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షాని సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలిసి వినతి పత్రం అందించారు. వినతి పత్రం అందించిన వారిలో హిందీ భాష సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ ద్రోణాలే, కోశాధికారి చంద్రశేఖర్ అంబేకర్, జిల్లా ప్రచార కార్యదర్శి రాగి సాంబన్న, కార్యవర్గ సభ్యులు జావేద్ అలీ, భీమ్రావు తో పాటు ప్రముఖ బహుభాషా కవి మధుబావల్కర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎం.పీ మరియు ఎమ్మెల్యేలు సెప్టెంబర్ 20న జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన "హిందీ దివస్" కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆదిలాబాద్ ఎంపీ గేడం నగేష్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ లు "హిందీ భవన్" ని తప్పకుండా హిందీ భాషా ప్రేమికుల కోసం కేటాయిస్తామని మాటిచ్చారని జిల్లా కలెక్టర్ గారికి హిందీ భాషా సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పెట్కులే గుర్తు చేశారు. అలాగే హిందీ భవనాన్ని కేటాయించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఇచ్చిన సిఫారసు ఉత్తరాన్ని కూడా జిల్లా కలెక్టర్ గారికి సమర్పించడం జరిగింది. ఇటీవల జిల్లాను అభివృద్ధి పథంలో కొనసాగిస్తున్నందుకుగాను ముఖ్యంగా నార్నూర్ బ్లాక్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి పతంలో నడిపించి కేంద్రం దృష్టిని ఆకర్షించిన ప్రధానమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్నందులకు గాను జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను హిందీ భాషా సేవా సమితి సభ్యులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# 11 వ అంతర్జాతీయ యోగా డే ను పురస్కరించుకొని ఈ నెల 27 వ తేది నుండి జూన్ 21 వరకు ఆయా శాఖల ద్వారా యోగా కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలన అధికారి



హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : అంతర్జాతీయ 11 వ యోగా డే జూన్ 21 సందర్భంగా జిల్లాలో రేపటి నుండి మే 27 నుండి జూన్ 21 వరకు ఆయా శాఖలకు సంబంధించి వివిధ రకాల యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా పాలనాధికారి రాజర్షి షా అన్నారు. సోమవారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలు ప్రతీ రోజూ ఉదయం 7.00 గంటల నుండి ఉదయం 8.00 గంటల వరకు మే 27 వ తేదీ నుండి జూన్ 21 వ తేది వరకు నిర్వహించే కార్యక్రమాలలో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, rdo వినోద్ కుమార్, డాక్టర్ ఫరీద బేగం, డాక్టర్ పి . శ్రీకాంత్ డిప్యూటి నోడల్ అధికారి, డాక్టర్ ప్రితల్ రాథోడ్ కన్వీనర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి 123 దరఖాస్తులు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదులలో వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, RDO వినోద్ కుమార్ లు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కరించాలని, దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ప్రజావాణి లో 123 దరఖాస్తులు వచ్చాయని, విద్యా, వైద్యం, వ్యవసాయం, విద్యుత్, పెన్షన్, dwo, తదితర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ గ్రీవెన్స్ లో ఆయా శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన అభినయను అభినందించిన జిల్లా కలెక్టర్.



అమృత తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని పి. అభినయను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్‌తో కలిసి అభినందించారు. ఈ నెల 24 నుంచి 26 వరకు మంచిర్యాల ఎఫ్ఏసి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూనియర్, సబ్ జూనియర్ యూత్ బాక్సింగ్ పోటీల్లో నిర్మల్ జిల్లాకు చెందిన ఏడుగురు బాక్సర్లు పాల్గొన్నారు. ఇందులో పి. అభినయ (54–57 వెయిట్ కేటగిరీ), ఎ. కీర్తన (46–48 కేటగిరీ), శ్రావణి (64–67 కేటగిరీ) బంగారు పతకాలు, సిహెచ్. నక్షత్ర (80o వెయిట్ కేటగిరీ) కాంస్య పతకం సాధించారు. పతకాలు గెలుచుకున్న అభినయ, కీర్తన జూన్ 4 నుంచి 7 వరకు గోవా రాష్ట్రం మపుసలో జరగనున్న జాతీయ స్థాయి జూనియర్ అండర్–17 బాలికల బాక్సింగ్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు గర్వకారణంగా నిలవాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్



హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల దరఖాస్తులను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. రైతు రుణమాఫీ, భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, వైద్యం, విద్య తదితర అంశాలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిష్కారం వచ్చిన ప్రతి దరఖాస్తుపై వివరాలు రిమార్కుల విభాగంలో నమోదు చేసి, దరఖాస్తుదారులకు సమాచారం అందించాలన్నారు అలాగే రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తులను త్వరగా పరిశీలించాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తరచూ తనిఖీ చేయాలని, వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా కొనసాగించాలని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో సీజినల్ వ్యాధులపై వైద్య శాఖ ప్రజలకు విస్తృత అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించి మోసం చేసిన కేసులో వ్యక్తి అరెస్ట్, రిమాండ్ - ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్

## పదవిలో ఉంటూ పదవిని దుర్వినియోగం చేసి అక్రమ దస్త్రవీజులు సృష్టి
## ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : బాధితుడు సయ్యద్ రజాక్ విద్యానగర్ కు చెందిన వ్యక్తి సర్వేనెంబర్ 346 ప్లాట్ నెంబర్ 191 అటెండర్స్ కాలనీ చెందిన ప్లాట్ ను కొనుగోలు చేయడం జరిగింది. నిందితుడు కొండూరి గంగాధర్ ఒకప్పటి నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తన పదవిలో ఉంటూ పదవిని దుర్వినియోగం చేసి సుమిత్ర భాయి అని ఒక అటెండర్ పేరుపై అక్రమంగా నకిలీ దస్త్రావీజులు సృష్టించి బాధితునికి అమ్మడం జరిగింది. బాధితుడు బ్రహ్మ కంటి సత్యనారాయణ కు మరియు బ్రహ్మ కంటి సత్యనారాయణ నలినికి అమ్మడం జరిగింది నలిని బ్యాంకు రుణం తీసుకుని ఇల్లు నిర్మించే క్రమంలో నిజానికి ప్రభుత్వం ద్వారా కేటాయించబడిన స్థల యజమాని తోట ఆశమ్మ అభ్యంతరం తెలపడంతో మోసం వెలుగులోకి వచ్చింది. బాధితుని ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టగా కొండూరి గంగాధర్ అక్రమంగా సుమిత్ర భాయ్ అనే మహిళ సహకారంతో ఆమెను బెదిరించి అక్రమ పత్రాలను సృష్టించినట్లు తెలిసిందన్నారు. ఈ కారణంగా ఈరోజు ముద్దాయిని జ్యూడిషల్ రిమాండ్కు పంపడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం కొండూరి గంగాధర్ జెడ్పి కార్యాలయంలో విధుల నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. అక్రమంగా అమాయక ప్రజలను మోసం చేస్తూ అక్రమ దస్త్రావీజులు సృష్టించి మోసం చేసే వారిపై జిల్లా పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.

# ప్రతి ఒక్క సమస్యను కచ్చితంగా పరిష్కరించాలి – జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

## బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడే ప్రజలలో పోలీసుల పట్ల నమ్మకం మరింత ఎదుగుతుంది.
## సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహణ.
## జిల్లా ఎస్పీకి సమస్యలను విన్నవించిన 40 మంది జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు
## ఫోన్ ద్వారా సమస్యల పరిష్కారానికి ఆదేశాలు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : పోలీస్ స్టేషన్కు వచ్చే మరియు పోలీస్ స్టేషన్కు కేటాయించిన ప్రతి ఒక్క ఫిర్యాదును కచ్చితంగా పరిష్కరించే దిశగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సిబ్బందికి ఆదేశించారు. సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రజా ఫిర్యాదుల రోజున నిర్వహించిన సందర్భంగా ప్రజలు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి వివరించారు, సమస్యలను విన్న జిల్లా ఎస్పీ త్వరితగతిన పూర్తి చేసి పరిష్కరించాలని ఫోన్ ద్వారా సిబ్బందికి ఆదేశించారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా నలుమూలల నుండి దాదాపు 40 మంది ఫిర్యాదుదారులు వివిధ కారణాలతో జిల్లా ఎస్పీకి ఫిర్యాదులను అందించడం జరిగింది. అందించిన ఫిర్యాదులలో ముఖ్యంగా పట్టణంలో వివిధ రకాల మోసాలు జరిగిన వాటిపై ఫిర్యాదులను అందించారు. మోసం జరిగిన వెంటనే సరైన దర్యాప్తును పూర్తి చేసి సంబంధిత వారిపై కేసులను నమోదు చేయాలని సూచించారు. బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడే జిల్లా పోలీసుల కీర్తి ప్రతిష్టలు శిఖర స్థాయికి చేరుతాయని ప్రజలలో పోలీసుల పట్ల నమ్మకం మరింత పెంపొందించబడుతుందని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల కూడా సమాన రీతిలో వ్యవహరిస్తూ బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తూ సరైన సమయంలో న్యాయం చేకూర్చే విధంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్ – రూరల్ సీఐ కె ఫణిదర్

## రూ 28,140/- నగదు, ఐదు మొబైల్ ఫోన్స్ స్వాధీనం
## ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ గ్రామీణ న్యూస్ : జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపలనే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి ఆదేశాల వరకు ఈరోజు రూరల్ సీఐ మరియు సిసిఎస్ బృందం కలిసి ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బెల్లూరి గ్రామం శివారులో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేయడం సంఘటన స్థలంలో ఏడుగురు పట్టబడ్డారని వారి వద్ద నుండి ఐదు మొబైల్ ఫోన్స్ రూ 28,140/- నగదును స్వాధీనం చేసుకుని ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది రూరల్ సీఐ కే ఫణిధర్ తెలియజేశారు. పట్టబడ్డ నిందితుల పేర్లు

1. ఉ. నాగేశ్
2. జె. శ్రీను
3. ఎన్. రాకేష్
4. జె. రవితేజ
5. ఎస్.కే. రిజ్వాన్
6. ఎస్. ప్రసాంత్
7. టి. రవీందర్

ఈ ఆపరేషన్ నందు రూరల్ పోలీస్ సిబ్బంది మరియు సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రసాధనలో జర్నలిస్టు ఫోరం పాత్ర చారిత్రాత్మకం

## టీజేఎఫ్ 25 వసంతాల రాజతోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



అమృత్ తెలంగాణ న్యూస్తెలంగాణ : తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదంతో తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 31 న హైదరాబాద్ లోని జల విహార్ లో నిర్వహిస్తున్న 25 వసంతాల రాజతోత్సవాల సంబురాల పోస్టర్లను ఈరోజు నెరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం జర్నలిస్టులు పిడికిలి బిగించి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నాయకత్వంలో రజతోత్సవ సంబరాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు బేత రమేష్, ప్రధాన కార్యదర్శి ఎల్. రాజు, యూనియన్ నాయకులు ఏం .సంతోష్, ఆర్ సుభాష్, నేరడిగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాజుల దేవేందర్, నాయకులు కొప్పుల ప్రమోద్, గాజుల శ్రీకాంత్, సతీష్, నవీన్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో ప్రొటోకాల్ వివాదం



సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: సిరిసిల్లలో ప్రొటోకాల్ విషయంలో తలెత్తిన వివాదం ఉద్రిక్తతకు దారితీసింది. కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్‌గా ఇరు పార్టీల నేతలు సవాళ్లు.. ప్రతి సవాళ్లు విసురుకుంటూ ఘర్షణ వాతావరణాన్ని సృష్టించారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఫొటో పెట్టాల్సిందేనని, లేకపోతే కార్యక్రమాలను అడ్డుకుంటామని ఒక బీఆర్ఎస్ నాయకుడు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశాడు. దీనికి ప్రతిగా ఓ కాంగ్రెస్ నాయకుడు సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫొటో పెడతామని అదే సోషల్ మీడియా వేదికగా సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ఫొటో పెట్టడానికి కాంగ్రెస్ నేతలు పెద్దఎత్తున కేటీఆర్ క్యాంపు కార్యాలయానికి తరలివచ్చారు. అదే సమయంలో బీఆర్ఎస్ నాయకులు కూడా క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకోవడంతో ఇరు గ్రూపుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.

# తాడ్వాయి లో రాజీవ్ యువ వికాసం జాయింట్ స్క్రీనింగ్

తాడ్వాయి :అమృత్ తెలంగాణ: ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న వారికి సోమవారం కెనరా బ్యాంక్ పస్రా, కెనరా బ్యాంక్ తాడ్వాయి పరిధిలోని గ్రామాల యువతీ యువకులకు జాయింట్ స్క్రీనింగ్ నిర్వహించారు. మండలంలో అనుకున్న దానికంటే ఎక్కువగా నే రాజీవ్ యువశక్తి దరఖాస్తులు అప్లై చేసుకున్నట్లు ఎంపీడీవో సుమన వాణి తెలిపారు. సుమారు 1000 దరఖాస్తులను జాయింట్ స్క్రీనింగ్ చేసినట్లు తెలిపారు. ఇలా మండల స్థాయిలో లబ్ధిదారుల లెక్కలు తేల్చి ఆ జాబితాను జిల్లా కమిటీకి అందించనున్నారు. వారు ఎంపిక చేసిన తుది జాబితా లబ్ధిదారులకు ఈ నెలాఖరులోగా ఇన్చార్జి మంత్రి ఆమోదముద్రలతో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు (జూన్ 2) వారికి మంజూరు పత్రాలు అనేవి పంపిణీ చేసేలా కసరత్తు చేస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సుమన వాణి, ఏపిఎం శ్రీనివాసరావు, పస్రా, తాడ్వాయి కెనరా బ్యాంక్ శాఖల మేనేజర్లు, ఎంపీఓ శ్రీధర్ రావు, ఏహెచ్ ఎస్ తాడ్వాయి పీజీహెచ్ఎం కోట రేవతి తదితరులు పాల్గొన్నారు.

# భూదస్తావేజుల మోసం మరియు నకిలీ దస్త్రావేజులు సృష్టించిన కేసులో నిందితుడి అరెస్టు – మావలా ఎస్ హెచ్ ఓ స్వామి.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : మావల పోలీస్ స్టేషన్ లో భూదస్తావేజుల మోసం, నకిలీ పత్రాలను అసలైనవిగా ఉపయోగించడం, భూమిని రెండుసార్లు నమోదు చేయడం వంటి ఆరోపణలపై ఒక నిందితుడిని అరెస్ట్. నిందితుడు సజ్జనపు లక్ష్మీ నారాయణ, s/o గంగన్న, వయస్సు 61, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి, నివాసం: 1-3-130/160/B, ఓల్డ్ హౌసింగ్ బోర్డు కాలనీ, ఆదిలాబాద్. ఈ కేసు, LIC ఆఫ్ ఇండియా ఉద్యోగి అయిన బాధితుడు మల్లేపుల చంద్రశేఖర్ గౌడ్, వయస్సు 46, ఆదిలాబాద్ నివాసి, ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదైంది. ఫిర్యాదుదారు తనను నిందితుడు భూముల కొనుగోలు విషయంలో మోసం చేశాడని ఆరోపించారు. ఫిర్యాదుదారు డాక్యుమెంట్ నం. 4977/2007, తేదీ 12/12/2007 ప్రకారం, సర్వే నం. 54/1లోని ప్లాట్ నం. 20 (40x60 అడుగులు = 2400 చదరపు అడుగులు)ను కొనుగోలు చేశారు. కానీ తర్వాత ఆ ప్లాట్ వాస్తవానికి లేదని, నిందితుడు అసలు వేరే డాక్యుమెంట్ నం. 1413/1993 ద్వారా విక్రయించారని తెలుసుకున్నారు. అంతకుముందు, నిందితుడు మరోసారి సర్వే నం. 54లోని ప్లాట్ నం. 85ను (40x60 అడుగులు = 2400 చదరపు అడుగులు) డాక్యుమెంట్ నం. 2019/2023, తేదీ 02/03/2023 ప్రకారం, ఫిర్యాదుదారు పేరిట రిజిస్టర్ చేశారు. కానీ ఇది కూడా ముందే డాక్యుమెంట్ నం. 1130/1996, తేదీ 11/06/1996 ప్రకారం మంథ గోపాల కృష్ణ అనే వ్యక్తికి అమ్మినదిగా తేలింది. సాక్ష్యాధారాలు, నమోదు చేసిన డాక్యుమెంట్ల ధృవీకరిత ప్రతులను పరిశీలించగా, నిందితుడు ఉద్దేశపూర్వకంగా మోసం, నకిలీ పత్రాల తయారీ, మరియు నకిలీ పత్రాలను అసలైనవిగా ఉపయోగించినట్లు నిర్ధారణ అయ్యింది. విశ్వసనీయ సమాచారం మేరకు మే 26, 2025 సాయంత్రం 5:00 గంటలకు ఆదిలాబాద్ శివాజీ చౌక్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు తప్పును అంగీకరించడంతో అరెస్ట్ చేశారు. భారతీయ న్యాయ సంహిత (BNS)కి అనుగుణంగా అరెస్ట్ మెమో




మరియు నోటీసులు జారీ చేయబడ్డాయి. అతని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఆదిలాబాద్ గౌరవ న్యాయమూర్తి (పిసిఆర్) ముందు నిందితుడిని హాజరు పరచగా, 15 రోజులు జ్యుడీషియల్ రిమాండ్కు తరలించారు. ముందుగా నమోదు చేసిన IPC 420 సెక్షన్ (మోసం)కు తోడు, IPC సెక్షన్ 467, 468 మరియు 471, సెక్షన్లతో కేసు నమోదు చేసి. దర్యాప్తు కొనసాగుతోంది. తదుపరి సమాచారం అందించిన వెంటనే పంచబడుతుంది. మోసపూరిత కార్యకలాపాలలో పాల్గొన్న వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటూ, ఫిర్యాదుదారుడికి న్యాయం చేకూర్చేందుకు పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# 30న కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి



భువనగిరి :అమృత్ తెలంగాణ: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 30న కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు. సోమవారం భువనగిరి మండల పరిధిలోని నందనం, అనాజిపురం గ్రామాల్లోని ఉపాధి హామీ పని ప్రదేశాలను సందర్శించిన అనంతరం కార్మికులను ఉద్దేశించి అంజయ్య మాట్లాడుతూ 2005లో అనేకమంది వ్యవసాయ కార్మికులు వామపక్ష పార్టీ ప్రజా సంఘాల పోరాట ఫలితంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టము ఏర్పడితే నేటి బిజెపి మోడీ ప్రభుత్వం చట్టాన్ని ఎత్తివేయాలను కుంట చేస్తుందని ఈ కుట్రలను కార్మికులు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 100 రోజుల నుండి 200 రోజుల వరకు పని దినాలను కల్పించాలని, రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని, పని ప్రదేశంలో నీడ కోసం టెంటు, తాగడానికి నీళ్లు, మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, దరఖాస్తు చేసుకున్న వారికి జాబ్ కార్డుతో పాటు పని చూపించాలని, వారం వారము చేసిన పనికి డబ్బులు చెల్లించాలని, ఖాళీగా ఉన్న ఉపాధి హామీ సిబ్బందిని నియమించాలని, ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిర్వహిస్తున్న ధర్నాలలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని అంజయ్య కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, రైతు సంఘం జిల్లా నాయకులు ఎదునూరి మల్లేశం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉపాధి హామీ కార్మికులు కొల్లూరి సిద్ధిరాజు, సురివి పద్మ, అల్లంపల్లి భారతమ్మ, కడారి మల్లయ్య, బొల్లెపెల్లి బుచ్చమ్మ, సుగుణమ్మ,యండి. శాందిపాష , తెల్జురి బాలమ్మ, కంచం నీలమ్మ, షేక్ నజీమా, యాట సావిత్రి, యశోద, లక్ష్మమ్మ, రాణి, సత్తయ్య, పద్మ, శోభా, నాగరాణి, సుమలత, సరిత, జయమ్మ, పద్మ, అంసమ్మ, కృష్ణవేణి లు పాల్గొన్నారు.

# ట్యాంక్ బండ్ పై బెల్లి లలితక్క విగ్రహం పెట్టాలి

భువనగిరి :అమృత్ తెలంగాణ: ప్రజాసంఘాల అద్వర్యం లో ఘనంగా తెలంగాణ మలిదశ ఉద్యమ గానకోకిల బెల్లి లలితక్క 26వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమం లో తన ఆట పాటలతో తెలంగాణ భావజాలన్నీ ఊరురా వ్యాప్తి చేసి ప్రజలని చైతన్య పరచి, తెలంగాణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసి ప్రాణాలు అర్పించి లేడి గద్దర్ గా తెలంగాణ గాన కోకిలగా మనందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మన బెల్లి లలితక్కని స్మరించుకున్నాము. ఆమె ఆట, పాట, పోరాటం, త్యాగం మనకు ఎప్పటికీ స్ఫూర్తినిస్తూనే రాష్ట్రంలో గుట్కా సారా నిషేధించాలని అప్పుడే ఆ ఆత్మ శాంతి చేకూర్చాలనీ ఉందని అన్నారు. భువనగిరి జిల్లా కేంద్రంలో, హైదరాబాదులోని ట్యాంక్ బండిపై విగ్రహం పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లలితక్క కుమారుడు సూర్య ప్రకాష్, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్, బీసీ జనసైతన్య రాష్ట్ర అధ్యక్షులు రాజారామ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు, జడ్పిటిసి బీరు మల్లయ్య, మల్లై సింగ్ యాదవ్ యూత్ బి గ్రేడ్ రాష్ట్ర అధ్యక్షులు మేకల బాలు, వలిగొండ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనపురి కవిత, మేక లలిత,తంగలపల్లి రవి, బెల్లి




చంద్రశేఖర్,ప్రమోద్, బట్టు రాంచంద్రయ్య,కిరణ్, వాసు కే యాదవ్, వెన్నెల, బత్తుల సిదేశ్వర్, బోనగిరి శ్రీనివాస్,పుట్ట వీరేష్, గుండెబోయిన సురేష్,నక్కల చిరంజీవి, మహేష్ యాదవ్, పవన్,అయోధ్య రచ్చ,శ్రీను అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బాలసదరం సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం

భువనగిరి :అమృత్ తెలంగాణ: బాలసదనం సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి 40 విజ్ఞప్తులు ఫిర్యాదులు స్వీకరించారు. భువనగిరి జిల్లాకు చెందిన బాలల హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు కొడారి వెంకటేష్ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు అందిస్తూ జిల్లాలో ఉన్న బాలసదనం మన సమస్యలతో అస్తవ్యస్తంగా ఉందని సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తిని అందించారు. బీబీనగర్ మండలం మహాదేవపూర్ కు చెందిన వేణుగోపాల స్వామి టెంపుల్ చైర్మన్ శివారెడ్డి దరఖాస్తు అందిస్తూ ఈ ఆలయం అత్యంత పురాతనమైనదని భక్తుల రాకకు కెమికల్ కంపెనీ విడుదల చేసే నీరు, గాలి అసౌకర్యం కలిగిస్తున్నాయని తగు చర్యలు తీసుకోవాలని ఆలయ చైర్మన్ శివారెడ్డి తో పాటు ప్రభాకర్, స్వామి రెడ్డి, ఆంజనేయులు, పద్మా రెడ్డి, కరుణాకర్ రెడ్డి, అఖిల్, రాములు విజ్ఞాపన అందజేశారు. మోట కొండూరు మండలం సింగారం గ్రామానికి చెందిన పన్నాల అనూష దరఖాస్తు అందిస్తూ సర్వే నెంబర్లు 215/1, 215/5, 212/1, 214/1, 214/4 లలో 14 ఎకరాల భూమి ఉందని, సర్వే కొరకు చాలానా కూడా కట్టి నాలుగు సంవత్సరంల అయిందని ఆయన ఇప్పటివరకు సర్వే చేయడానికి రావడం లేదన్నారు.

# ఎద అందాలతో రామ్ చరణ్ హీరోయిన్ రచ్చ



బాలీవుడ్ నటి ఈషా గుప్తా గ్లామర్ సెన్సేషన్ గా మారిన విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో హాట్ అండ్ బోల్డ్ అందాలను వడ్డిస్తూ క్రేజ్ సంపాదించుకుంది. నటిగానే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూ కేరాఫ్ అడ్రస్ గా మారింది ఈ ముద్దుగుమ్మ రామ్ చరణ్ తేజ్ నటించిన వినయ విధేయ రామ చిత్రంలో స్పెషల్ అపియరెన్స్ తో ఈ భామ తెలుగు ఆడియెన్స్ ను అలరించింది. ఈ స్పెషల్ సాంగ్ లో ఈషా అందాల బోరతకు కుర్రకారు ఫిదా అయ్యారు. నిజం చెప్పాలంటే ఈ హార్ట్ పాప గ్లామర్ షో చూస్తే తట్టుకోవడం కష్టమే. అందాలను విందు చేయడంలో ఈషా స్టైలే వేరు. న్యూడ్ గా కనపడటం ఈషాకు కొత్తేమీ కాదు. టూ పీస్..బికినీ.. అర్థనగ్న- నగ్న పోజులు అంటూ ఎప్పటికప్పుడూ హాట్ టాపిక్ గా మారుతోంది. అయితే తాజాగా ఈ భామ తన కొత్త గ్లామర్ పిక్స్ ను అభిమానులతో పంచుకుంది. బ్లాక్ అండ్ వైట్ కలర్ ఫొటోస్ ను షేర్ చేసింది. ఇందులో ఈషా బ్లాక్ డ్రెస్ లో కనువిందు చేసింది. క్లీవేజ్ షో ట్రీట్ ఇచ్చింది. ఉప్పొంగే ఎద అందాలను చూపిస్తూ యూత్ కు ఈ చలికాలంలో వేడి పుట్టించింది. వారి హృదయాలను పిండేసింది. ఇక ఈ ఫొటోస్ కు స్టార్ డస్ట్ నైట్స్ అంటూ క్యాప్షన్ జోడించింది. ఇంకా ఆ నడుము సొగసు చూపిస్తున్న విధానం మైండ్ బ్లోయింగ్. అలా తన క్లీవేజ్ అందాలతో కుర్రకారుని మరోసారి కట్టిపడేసింది. ఇక ఇది చూసిన నెటిజన్స్ ఆగుతారా... ఆమె కామెంట్ బాక్స్ లో ఫైర్ గుర్తులతో నింపేశారు. కొంత మంది హార్ట్ ల వర్షం కురిపించారు. ఇక మరికొంత మంది సూపర్ గా సెక్సీగా ఉన్నారు అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇక ఈ ముద్దుగుమ్మ కెరియర్ విషయానికొస్తే.. మోడల్ గా స్టార్ట్ చేసి ప్రస్తుతం బాలీవుడ్ హీరోయిన్ గా కెరీర్లో రాణించడానికి ప్రయత్నాలు చేస్తుంది. అయితే ప్రస్తుతం సరైన సినిమాలు లేక ఒకటి రెండు చిత్రాల్లో నటిస్తోందిగానీ.. గతంలో వరుస హిందీ చిత్రాల్లో నటించి కుర్రకారును తనవైపు తిప్పుకుంది. సినిమాలే కాకుండా ఈషా టీవీషోల్లోనూ పాల్గొంటుంది. అలాగే వెబ్ సిరీస్ లలోనూ నటిస్తోంది. 2020 రిజెక్ట్ ఎక్స్ వెబ్ సీరిస్ లోకి అడుగుపెట్టింది.

# వారం గ్యాప్‌లో ఆమె జాతకం తేలిపోనుంది!

టాలీవుడ్‌లో సుధీర్ బాబుతో కలిసి 'ఎస్ఎంఎస్' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. టాలీవుడ్‌లో సుధీర్ బాబుతో కలిసి 'ఎస్ఎంఎస్' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. తక్కువ సమయంలోనే తెలుగు, తమిళ్, కన్నడంలో ఎక్కువ సినిమాలు చేసిన ముద్దుగుమ్మగా నిలిచింది. రెజీనా టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచింది. పలువురు టాలీవుడ్ యంగ్ స్టార్ హీరోలతో సినిమాల్లో నటించింది. కానీ స్టార్ హీరోలతో కలిసి నటించే అవకాశం ఈ అమ్మడికి దక్కలేదు. దాంతో స్టార్ హీరోయిన్ ఇమేజ్ సొంతం చేసుకోకుండానే టాలీవుడ్‌లో మీడియం రేంజ్ హీరోయిన్‌గా నిలిచింది. స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు దక్కకున్నా వచ్చిన ఆఫర్లను సద్వినియోగం చేసుకుంటూ కెరీర్‌లో ముందుకు సాగుతుంది. 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్? ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు 20 ఏళ్లు అవుతుంది. రెజీనా రెండు మూడు హిందీ సినిమాలు చేసినప్పటికీ పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. సౌత్ సినిమాల్లో



ఇప్పటికే ఒక స్థాయిలో గుర్తింపు ఉన్న ఈ అమ్మడు బాలీవుడ్‌లో మరోసారి గుర్తింపు కోసం ప్రయత్నాలు చేస్తుంది. రెజీనా త్వరలో రెండు హిందీ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ నటుడు సన్నీ డియోల్ నటించిన 'జాట్' సినిమా విడుదలకు సిద్ధం అయింది. ఆ సినిమాలో రెజీనా కీలక పాత్రలో కనిపించబోతుంది. ఏప్రిల్ 24న జాట్ సినిమా బాలీవుడ్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో రెజీనా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. పాసయినట్లేనా.. జాట్ సినిమాతో పాటు రెజీనా హిందీలో మరో పెద్ద హీరోతో కలిసి నటించింది. సూపర్ హిట్ అయిన కేసరి సినిమా ఫ్రాంచైజీలో రాబోతున్న అక్షయ్ కుమార్ 'కేసరి చాప్టర్ 2' సినిమాలో రెజీనా నటించిందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు చిత్ర యూనిట్ సభ్యులు ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు. కానీ రెజీనా పాత్రను సస్పెన్స్‌గా ఉంచుతున్నారని తెలుస్తోంది. స్వతంత్ర్య ఉద్యమ సమయంలో జరిగిన జలియన్ వాలాబాగ్ ఊచకోత బాధితుల కోసం పోరాడిన న్యాయవాది, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సి శంకరన్ నాయర్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమాను రూపొందించారు. సి శంకరన్ నాయర్ భార్య పాత్రలో రెజీనా కనిపించబోతుంది అనే వార్తలు వచ్చాయి. కేసరి 2 సినిమాను ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు జరిగాయి.

# 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్?

సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. అట్లీ దర్శకత్వం వహించిన తమిళ బ్లాక్‌బస్టర్ 'తెరి' ఆధారంగా తెరకెక్కించిన హిందీ చిత్రం బేబీ జాన్. అయితే ఈ సినిమా ద్వారా ఆమె హిందీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఇందులో ఆమెకు వన్ ఆఫ్ ది లీడ్ పాత్రే అయినా, సినిమా ఫెయిల్యూర్‌తో పాటు ఆమె నటన కూడా విమర్శలు ఎదుర్కొంది. వరుణ్ ధవన్, జాకీ ష్రాఫ్ లాంటి స్టార్‌లతో కూడిన భారీ బడ్జెట్ మూవీ అయినా, కేవలం రూ. 39. 28 కోట్లే వసూలు చేయడం అందరికి షాక్ ఇచ్చింది. ఇక దాదాపు రూ.160 కోట్ల బడ్జెట్ ఉన్న ఈ చిత్రానికి భయంకరమైన లాస్ కలిగించింది. ముఖ్యంగా కీర్తి సురేష్ పోషించిన డాక్టర్ మీర వర్మ పాత్ర ప్రేక్షకులలో ఎమోషనల్ కనెక్షన్ రాకపోవడం గమనార్హం. ఆమె నటనపై కూడా విమర్శలు వచ్చాయి. మహానటితో మెప్పించిన ఆమె ఈ సినిమాలో మెరుగ్గా కనిపించలేదన్న అభిప్రాయం స్పష్టంగా వ్యక్తమైంది.



## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# తమిళ్ పీరియాడిక్ డ్రామాలో మృణాల్ కు క్రేజీ ఆఫర్!



దుల్కర్ సల్మాన్ తో హను రాఘవపూడి తెరకెక్కించిన ఎపిక్ లవ్ స్టోరీ 'సీతారామం'. 'యుద్ధం తో రాసిన ప్రేమకథ' అనే క్యాప్షన్ తో విడుదలైన ఈ మూవీ సంచలన విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసల్ని సైతం సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబట్టింది. ఈ మూవీతో టాలీవుడ్ కు పరిచయమైన బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ సీత పాత్రలో ఒదిగిపోయి నటించిన తీరు ప్రతీ ఒక్కరి హృదయాన్ని స్పృశించింది. దీంతో టాలీవుడ్ ప్రేక్షకుల హృదయాల్లో మృణాల్ సీతగా మారిపోయింది. ఈ మూవీ తరువాత భారీ క్రేజ్ ని దక్కించుకున్న మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా కొత్త దర్శకుడు తెరకెక్కిస్తున్న మూవీలో నటిస్తోంది. సెలెక్టివ్ గా సినిమాలు చేస్తూ తన ప్రత్యేకతని చాటుకుంటున్న ఈ మరాఠీ సోయగం తాజాగా తమిళంలో తెరకెక్కుతున్న క్రేజీ పాన్ ఇండియా మూవీలో నటించే అవకాశాన్ని దక్కించుకున్నట్టుగా తెలుస్తోంది. టీవీ సీరియల్స్ తో నటిగా కెరీర్ ప్రారంభించిన మృణాల్ హీరోయిన్ గా భిన్నమైన పాత్రల్లో మాత్రమే నటించాలని కోరుకుంటోందట. అందులో భాగంగానే విభిన్నమైన పాత్రలకు కథలకు మాత్రమే గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్టుగా తెలుస్తోంది. ఇందులో భాగంగానే తమిళ హీరో సూర్యతో 'సిరుతై' శివ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో పీరియాడిక్ నేపథ్యంలో తెరకెక్కిస్తున్న మూవీకి మృణాల్ ఠాకూర్ తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. స్టూడియో గ్రీన్ యువీ క్రియేషన్స్ బ్యానర్ పై కె.ఇ. జ్ఞానవేల్ రాజా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ మూవీలో హీరోయిన్ గా బాలీవుడ్ బ్యూటీ దిషా పటాని నటిస్తోంది. అయితే మరో కీలక పాత్రలో మృణాల్ ఠాకూర్ ని ఎంపిక చేసుకున్నారట. ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ లకు సంబంధంచిన కీలక ఘట్టాల్లో మృణాల్ కీలకంగా కనిపించనుందని తెలుస్తోంది. రీసెంట్ గా దర్శకుడు శివ చెప్పిన స్టోరీ నచ్చడంతో మృణాల్ ఈ ప్రాజెక్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. ఫిబ్రవరి నుంచి ప్రారంభం కానున్న కొత్త షెడ్యూల్ లో మృణాల్ సెట్ లోకి ఎంటర్ కానున్నట్టుగా తెలిసింది. దేవి శ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి వెట్రి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. హీరో సూర్య ఈ మూవీలో విభిన్నమైన గెటప్ లలో కనిపించి అబ్బుర పరచనున్నాడని తెలిసింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com